# చీకటి - బ్రతుకులు

రచన :
శ్రీ కటక లక్ష్మణ్

ఉదయం నిద్ర లేవడం కొద్దిగా ఆలస్యంగా లేచాను ఎందుకంటే ఈ రోజు ఆదివారం; ఆఫీసుకు పోనక్కరలేదన్న ధీమాతో; బద్ధకంగా కూడా యున్నది. ఏమీ పని పాట లేకుండా ఇట్లో కూర్చోవడం అంటే నాకు ఇష్టము లేదు. అందుకే ఈ మధ్య స్నేహితులతో కలవడం నేర్చుకున్నాను కాని ఈ రోజు అవి ఏవి లేవు మా అవిడైన యున్నచో సరదాగా గడుపుదును అన్న ఆలోచన రావటంతో నా ముఖముపై చిరునవ్వులలా ఆనంద రేఖలుద్భవించాయి, మల్లె మొగ్గలా వికసించింది.

వెంటనే వాచి వంక చూసుకున్నాను. అరెరె అప్పుడే 8-30 కావస్తుందే అని మనస్సులో అనుకొని లేచి వెంటనే తనపనులన్నియు ముగించుకొని నీటుగా డ్రస్సు వేసుకొని చేతిలో కథాంజలితో బయలుదేరాను.

బస్ స్టాప్ అంతా రంగు రంగుల చీరలలో సీతాకోక చిలుకలాగా సింగారించుకొన్న చిలుకలతో హీరోలా పోజుపెట్టిన హిప్పీలతో పాట్లేత్తో కట్టుకొని వీపు తెలబడి తడిత్తిగ్గి బిచ్చగాళ్ళతో; కూలి కష్టవాళ్ళు; రిక్షావాళ్ళతో మహా సందడిగా యున్నది.

వచ్చిపోయే బస్సులు; ఎక్కేవాళ్ళు దిగేవాళ్ళు హడావుడిగా తిరుగుతున్నారు. ఎండ కాలం; ఎండలు భగ్గు మండుతున్నవి ఏమీ తోచడంలేదు. అందరిలో కల్సి నిల్చోడ మంటే నాకిష్టం లేదు. దరి దాపుల్లో నీడ దాచుకోడానికి చోటన్నది లేదు. ఆ దుకాణపాడ జనంతో నిండియున్నది. అయిన ఆ సమయంలో అతి పెద్ద ఆశ్రమం అదైన వేచింపుల ప్రభుత్వాన్ని అభినందించక యుండలేకపోయాను. ఎటు పాలుపోక (గత్యంతరము లేక) జనంలో దూరబడి తోసుకొని పోయాను. ఉక్కగా యున్నది. గాలి ఆడడం లేదు. మొఖానికి పట్టిన చెమటను చేతి రుమాలుతో తుడుచుకుని, సిగరెట్టు వెలిగించుకున్నాను.
ఏమిటీ బొత్తిగా 10 అయిన కాలేదు ఎండలు మండిపోతున్నవి అన్నారెవరో.

ఎండ కాలం కదండి వింతగా అన్నాడు నా ప్రక్క

అయినా, ఇంకా ఏదో ఏదో మాట్లాడుతున్నాడు. నాకు మాత్రం విసుగొస్తున్నది; నిల్చోవడమంటే, ఎప్పుడో కాలేజీలో చదివేటప్పుడు ప్రాక్టికల్స్‌లో నిల్చుండే వాడిని. కాని ఈ మధ్య చేస్తున్నది ఆఫీసు ఉద్యోగమాయె!

వెంటనే ఎంక్వాయిరీ క్లర్కు దగ్గరికి పోయాను. హైద్రాబాదునుంచి బస్సు ఎప్పుడు వస్తుంది?

“12.30” టక్కున సమాధానమిచ్చాడు. నా చేతిలోని వాచీ చూసుకున్నాను. 10-30. నా మనస్సు బాధగా మూల్గింది. ఇంకా రెండు గంటలు వెయిట్ చేయాలి. ఇంటికి పోదామన్నా 2 మైళ్ళు నడవాలి ఎండలో; ఆ ఆలోచనకు స్వస్తి చెప్పి ఇంతముందు వచ్చినందుకు నాలో నేనే నిందించుకున్నాను - గత్యంతరము లేక ఆ ప్రక్కనే గల సిమెంట్ ఛైర్ పైన కూర్చున్నాను.

“ఈ జీవన తరంగాలలో, ఆ దేవుని చదరంగాలలో ఎవరికి ఎవరు స్వంతము; ఎంతవరకీ బంధము.”

ఎవరిదో సన్నగా గొంతు వినబడుచున్నది. నాలో ఆలోచనల పరుగులు ప్రారంభమైనది. అవును నిజమే ఈ జీవితమే ఒక సరస్సు; దీనిలో తరంగాలలాగా పుట్టిన మనము చీకటి వెలుతురు మధ్య అంతమవుతాము. ఆ భగవంతుడు అదే చదరంగములో ఒకదానిడి ఇంకొకదానికి కొంతవరకు సంబంధమున్న. చివరకు కేవలంగా మాయమగును. ఎంతవరకు ఉంటుంది ఈ సంబంధము.

ఏటి ఒడ్డున నీట బుడగలలాగా ఎప్పుడు పుట్టునో ఎప్పుడు నశించునో తెలియని; ఆ భగవంతుడు సృష్టించిన మట్టి బొమ్మల జీవితాలు మనవి. జీవిత మెంత విచిత్రమైంది. నా ఆలోచనల మధ్య పాట అంతమైనది.

“బాబు ఒక్క పైసా వేయండి, మీకు పుణ్య ముంటుంది. ప్రొద్దునుంచి గుక్కెడు నీరైన లేదు. దయ పైసలు వేసి ప్రాణాలు నిల్పండి ప్రాణేముఖ్యార్థంగా

అడుగుతుంటే ఓ ప్రాయములో యున్న పడుచు పిల్ల. తైల సంస్కారములేని మాసిన జుత్తు; అక్కడక్కడ అతుకుల చీర కట్టుకొని యున్నది. ఆమె ముఖంలో అమాయకత్వం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది.

చిల్లర లేదని కొందరు; పోపో అని కొందరు కాటకంటూ అని ప్రేలుస్తున్నారు ఇంకొందరు—

మా ప్రాణాలు తీయక ఏదైన పని చేసుకోకూడదూ ఈసడింపుగా ఇంకొంద రంటున్నారు.


చదువుంటే ఉత్తరమో; దక్షిణమో చెల్లించక ఉద్యోగాలు దొరకని ఈ రోజుల్లో ఏమీలేనివారికి ఉద్యోగా లిచ్చే దెవరు. అందా మనుకున్నాను కాని అతని చూపులను చూచి పెదవులదాకా వచ్చిన మాటలు అలాగే ఆగిపోయినవి. నానా రకా లంటున్నారు"

"పలు రకాల మనుషులు పలు మనస్తత్వాలు." అనుకున్నాను మనస్సులో.

"వీరు కాదంటే మేమెట్లా బతుకేది" చిక్క చిక్కగా అడుగుతుంది"

"చెత్తే నీకు గాదు సిగ్గు ఎగ్గు లేదు అడుక్కోడానికి మాన మర్యాదాలు లేకుండా అన్నపూర్ణమైన భారత దేశమును బజార్లలో నిలబెట్టుచున్నారు మీవదేశములా" అన్నాడు ఒక యువకుడు. అతని ముఖమంత ఎఱ్ఱబడ్డది, అగ్నిపర్వతము ప్రేలి లావా బయటకు వస్తున్నట్లు ఉన్నది అతని చూపులు. ఆ కోపంతో చెంప కూడ చరిచాడు హీరోలా పోజు పెట్టుచూ. అక్కడ యున్నవారు ఎవ్వరు ఏమి అన లేకపోయారు. సరిగా! ఇలాటివాళ్ళకు ఇలా చేస్తేనే బుద్ధి వస్తుంది అని అతనిని సమర్థిస్తు పలువురి విధాల పకాసలాడ జొచ్చారు. బలవంతులను గద్దెలెక్కించడం: అనాథలను అనగ ద్రొక్కడం అనాదినుంచి వస్తున్న ఆచారమే గదా? అప్పుడు తెల్సింది ఈలాటివాళ్ళ జీవితాలు దారం తెగిన గాలి పటాల వంటివని ఎంత దూరం ప్రమాణం.

చేయనో ఎప్పుడు చేసుకొంటుకో తెలియదు. ఆ పిల్ల బిక్కగా చూస్తున్నది; ఆ మాటల్లో ప్రాధేయత; చూపుల్లో అభ్యర్థన, ముఖముపై ఆకలి రేఖలు స్పష్టముగా చూపరులకు కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నవి. నా హృదయము జాలితో నిండియున్నది (జాలిగా యుంది నా మనస్సు) "ఆకలి ఎంతో ఘోరమైంది గదా? ఎంతటివారినైన ఎంతటి నీచాతి నీచమైన పనులకైన దింపుతూంది. ఈ సమాజం ఎప్పుడు తమ సుఖమునే చూచుకుంటుంది."




ఎండకు ఎండి; వానకు తడిసి; ఆకలితో మలమల మాడి; గూడులేని గువ్వలాగా ఉన్న వీరిపై ఈ సమాజంకు దయ ఎందుకు రాదో; ఈ చీకటి బ్రతుకులపైన ఆ భగవంతునికైన ఎందుకు దయ రాదో; ఎన్నో కష్టాలుపడి తమ బ్రతుకులను నెట్టుకొని వచ్చేవారిపైన ఎందుకింత కక్ష్య తీర్చుకుంటున్నాడో! పిసిగి వేసారిపోయిన ఆభాగ్య అందరి మాములు జీవితాలకే రక్షణ లేక ఆక్రోశించే ఆ అనాథల ఆశా జ్యోతి ఎప్పుడు వెల్లుతుందో జాలిలేని లోకంలో; దారి తెలియని మనుషులను విధి ఆట బొమ్మలను చేసి ఆడిస్తున్నాం.

"ఏమండోయ్" వచ్చారా! రాలేదేమో యని ఎదురు చూస్తున్నాను అన్న మా శ్రీమతి పిలుపుకు ఉలిక్కిపడి ఆమె దగ్గరకు నడిచి మా బాబుగాడికి ఓ ముద్దిచ్చాను.

చూస్తుండగానే ఆకాశములో నల్లని మేఘాలు ఆవరించి సూర్యున్ని కప్పివేశాయి. ఉరుములు మెరు

# పీడాకులకథ

రచన: శ్రీ ఎం. మాధవరెడ్డి

మోహన్‌రావ్ పెళ్ళానికి విడాకు లిచ్చాడన్న వార్త ఊరంతా అంటురోగంలా వ్యాపించిపోయింది. కొంత మంది ఈ వార్త మోసుకొచ్చిన వాడిని "మేం నమ్మం పోరా!" అంటూ రేచు కుక్కల్లా వెంటపడి తరిమారు.

ఇంకొంతమంది నమ్మినట్లు నటించి, కదురుకొని, కదురుకొని, వాడటు వెళ్ళగానే తక్కన నవ్వేశారు. మరి కొంతమంది హోరున సంతోషపడి చిచ్చుబుడ్లు కాల్చారు.

"ఇప్పటికైనా శ్రీలత కష్టాలు తప్పినయ్యహో!" అంటూ కేరింతలు కొట్టారు.

చాలామంది ఈ వార్తని నమ్మలేక ఓకోడి పుంజును మంచం దగ్గర కట్టేసుకొని తెల్లారు జామున అది కూయగానే లేచివెళ్ళి మోహన్‌రవ్‌నే అడిగారు. మోహన్‌రావంటే ప్రేముండి కాదు, వాళ్ళలా అడుగుతారు. వీడి రోగం ఇలానే కుదురుతుందని కోరిక.

మోహన్‌రావు లావుగా ఉంటాడు. అతని ఇక ప్పైట్లు కూడ బలిసి, బలిసి ఒకట్లా రెండయినవి. రెండూ కలిసి మళ్ళీలా వెక్కటం మొదలు పెట్టినయి. అతనికి బోలెడు పొలమున్న తండ్రి వుండేవాడు. అతని పేరు కిట్టారావు. కిట్టారావుకు డెబ్భై ఏళ్ళొచ్చినా శుభ్రంగా తిని తిరుగుతుండేవాడు. రోజు అర్ధకిలో అవకాయ పచ్చడి వేసుకొనేవాడు. పూటకి నాలుగు కుండల త్రాటిఇట్టుపాలు త్రాగేవాడు. పాతిక మొక్కజొన్న కండెలు అర్ధగంటలో అవలీలగా నమిలేసేవాడు. ఇజ్జాని మోహన్‌రావు భోరున కుక్కలా ఏడ్చేవాడు.

"ఈ ముసలి పీనుగు ఇంకెప్పుడు ఛస్తాడు దేవుడోయ్!" అని వెక్కి వెక్కి ఏడ్చేవాడు.

"పొలం, ఆస్తి నా చేతికెప్పుడొస్తయ్ రాముడోయ్!" అని జుట్టు పీక్కునేవాడు. చివరకు బోడి గుండయ్యాక ఓరోజు పాలేరు కబురు తేనే తెచ్చాడు.

"మీ నాన్నగారు పొలం దున్నుతూ, దున్నుతూ అర్జంటుగా చరమపదించేశారని, కళ్ళు తేలేసిన సంతోషంతో తండ్రిని తగలేశాడు మోహన్‌రావు. అనవసర డబ్బు ఖర్చెందుకని దినవారాలు చేయకుండా ఓ ఇంటెం లేని బ్రాహ్మడి చేతిలో పాకలా పెట్టి మంత్రాలు చదివించేశాడు. అవకాశంగా తనని, పొలాన్ని మోసేస్తారని కొన్న కొంతమంది పాలేళ్లను మెడబట్టుకొని బయట గెంటేశాడు. గేదెలిచ్చే పాలు ఓ చుక్క కూడా త్రాగకుండా నీళ్లు కలిపి అమ్మి పారేస్తుండేవాడు. తండ్రి వెళ్ళ ముందు పెటిలేసిన ఓ చీకటి సంబంధాన్ని విస్తరించి పాకని, ఎక్కువ కట్నం ఎవరిస్తారా అని ఎదుర్చూడ సాగాడు.

గుడ్డి పిల్లయినా సరే, విధవయినా సరే, పిచ్చిదయినా సరే–అవిటిదయితే చాలు–కట్నం ఎక్కువిస్తే చేసుకుంటానని కనబడ్డ పెళ్ళిళ్ళ పేరయ్య అందరికీ చెప్పాడు. ఎవరైన పాతిక వేలిస్తామని కబురంపితే ముప్పై వేలడిగేవాడు. సరేనని కబురొంపితే నలభై వేలడిగేవాడు. అతని ఆశ మాత్రం అందరికి చీదరింపు కలిగేది. కొంత మందికి వాంతులు కూడ - అయినయి. ఎదుర్చూస్తుండ గానే ఓ దూరపు సంబంధం నడిచివచ్చింది. వస్తూ - వస్తూ కూతురుగారి ఓ ఫోటో కూడా తెచ్చాడా పెద్ద మనిషి. ఆ ఫోటోలోని చుక్క చక్కగా ఉంది.

"ఈ చుక్కన్ని చేసుకుంటే యాభై వేలు కట్నం ఇస్తానన్నాడా పెద్ద మనిషి. అసలు కట్నం ఇవ్వక పోయినా చేసుకుంటా ననబోయి ఇంకా ఐదు వేలు ఎక్కువే కావాలన్నాడు."

"కేస్ అంతేనా! తీసుకోపో!" అన్నాడతను. వెంటనే లగ్నాలు పెట్టించేశారు. పెళ్ళి కొచ్చినవారు శ్రీలతను చూసి జాలిపడ్డారు.

"పీడదృష్టం పెట్రోలు పడి తగలా! ఎంత చాన్సు కొట్టాడు!" అనుకున్నారు.

---

వులలో సుడిగాలి వీచడం మొదలైంది. మొత్తం చీకటి చోటు చేసుకున్నది.

రేపు ఉదయించే బాలభానుడి వెలుగులో అవి తను ప్రాణాలను గుల్లచేసుకొని బ్రతుకాలి ఈ చీకటి వెలుగుల అగాపాదులని మనసులో అనుకొని సంతృప్తిపడ్డాను.